# కాళ్లకూరి నారాయణరావు గారి నాటకములు - ఒక పరిశీలన

ముదిగొండ వీరభద్ర శాస్త్రి

"ఉత్తమ సాహిత్యము సమకాలీన పరిస్థితులకు ప్రతిబింబము" అనుట నేడెల్లరు నామోదిం చిన యంశము. ప్రత్యక్షముగనో, పరోక్షముగనో, తత్కాలపు సమాజ పరిస్థితుల ప్రభావ ప్రాబల్యములు సాహిత్యమునందు పొడసూపును. ఇటీవలి కాలమున పెక్కండ్రు రచయితలు సంఘ సంస్కారణమునకు దీనిని ఒక ప్రముఖ సాధనముగా చేకొని యున్నారు. కందుకూరి, గురజాడ, పానుగంటి, ఒలకమర్తి మున్నగు వారికి చెందిన ఆకోవలోని వారిలో కాళ్ళ కూరి నారాయణరావుగారొకరు. చింతామణి, వర విక్రయము, మున్నగు రూపకములను రచించి సంఘ ములోని కొన్ని దురాచారములను ఖండించిన సంస్కారపరు డీయన

ఈయన వ్రాసిన నాటకములు - ఈ క్రిందివి ప్రచారములో నున్నవి చిత్రాభ్యుదయము, పద్మ వ్యూహము, చింతామణి, మధుసేవ, వరవిక్రయము.

వీనిలో మొదటిది సారంగధరుని చరిత్రమే అయి నను, కవి చేసిన మార్పుల మూలమున మిశ్రప్రబంధ కథాకృతిని పొందినది. రెండవది పౌరాణికము, మూడవది పేరునకు లీలాశుకుని చరిత్రమైనను, కడమ రెండిటితో పాటుగా (సాంఘిక) ప్రకరణముగా గ్రహింప వచ్చును.

చిత్రాభ్యుదయము మొదట 1909లో ప్రకటింప బడినది. రెండవ కూర్పు 1932 ఏప్రిల్‌లో. ఈ రెండవ ముద్రణమున తొలి ప్రతిలోని పాత్రముల సంఖ్య, కథా భాగము 'నాటక సామాజికుల' కోరికపై తగ్గించి, కొంత మార్పుచేసి నాటక ప్రదర్శనమున కనుకూలముగ స్వయముగ కవియే పునర్నిర్మించి రట. కాని అది ప్రచురణ కాకముందే ఆయన గతిం చుటచే, తత్సోదరుడు కాళ్ళకూరి భోగరాజుగారు ప్రకటించిరి.

కాళ్ళకూరి వారు దీని తొలి ముద్రణమున విపుల మగు నిరువది పేజీల అవతారిక సంతరించుచు, సారంగధర చరిత్రమును గూర్చి తమ అభిప్రాయ మును వివరించిరి. సంగ్రహముగా నది యిట్లున్నది:

"సారంగధర చరిత్రమునకు ప్రచారమెట్లో కలిగి నదిగాని, ఇది విస్మరింప దగినది. ఇది నీతి దాయక మును గాదు; యదార్థ విషయమును గాదు. ఇట్టి దానిని గ్రంథ రూపమున, అందును నాటక రూపమున వెల యింపరాదు."

ఇట్లు నిశ్చయించి, దశ రూపకాది లక్షణ గ్రంథ ముల ననుసరించి, మూల కథను ధర్మ నిబద్ధముగ మార్చి మరి ఈయన చిత్రాభ్యుదయమును సృష్టిం చెను. ఈ నాటకావతరణమునకు మూలహేతు వింకొకటియును గలదు.

బుద్ధిరాజు పాపరాజు పంతులుగారును వీరి బంధు వొకరును ఎక్కడికో పోయి వచ్చుచు, ఒకచో నాటక ప్రదర్శనము జరుగుచుండుట చూచి. అది ఏమని

ప్రశ్నించి నారట. అచ్చటి వారు "సారంగధర ప్రదర్శన"మని చెప్పగా, ఆయన పెదవి విఱచి, వెంట నున్నవారితో "కావలయు నన్న మీరు చూడు"డని చెప్పి సాగిపోయిరట. ఆయన మనోగత మెఱిగి తక్కిన వారును చూడకయే వెడలి పోయిరట. అట్లు పోయిన వారిలో ఈ కృతి రచనమును ప్రోత్సహించిన వాడును, "సకల కావ్య సారాసార విచార పారంగుండును, గొంది పురాధీశ్వరుండును, కృతీశ్వర కనిష్ఠానుజుండును" అగు పావకేశ్వరరాయ డొకరు

ఇందుచేతనే, దీనికి సారంగధర నామమిడిన తగువారు ముట్టక పోదురని భయపడి ఇట్లు నిగూఢముగా నామకరణము చేసినట్లు కవి చెప్పు కొనెను. ఈ నాటకము వ్రాసిన వెనుక కాళ్ళకూరి వారు దీనిని "తగువారు తటస్థమైనప్పుడు" వినిపించుచు, మ.రా. వరాబాదా సీతాపతిరావుగారి తోడ్పాటున తమ భారతీ సంఘము వారిచే ప్రదర్శన చేయించి, ఆ తరువాత ప్రకటింప వలె ననుకొనిరట. "అశ్లీలము నందొకదాని నొకటి మించు సారంగధర నాటకములు పెక్కులు బయలు వెడలు చుండుటచే నట్టి దుఃస్థితికి సహింప జాలక" వెంటనే ప్రచురించితి మని వివరించినారు.

ప్రస్తావనావశమున అవతారికయందు ఈయన అప్పటి నాటకములు మున్నగువానిని గూర్చి వ్రాసియున్నారు. నాటక కర్తలు, నటులు, ప్రకటన కర్తలు, సామాజికులు, ఎల్లరును కృత్రిమ నాటకములను ఆదరించుచున్నా రనియు, అది కారణముగా మంచి నాటకములకు ప్రోత్సాహము లేకున్నదనియు, దాని సారాంశము. ఈ కృతిని ప్రోత్సహించిన పావకేశ్వరరాయని మాటలుగా కవి యిట్లు వ్రాసియున్నారు.

"ఇప్పటి కాలమున రూపకములను రచించు వారికిగాని,వానిం బ్రయోగించు వారికిగాని, తత్ప్రయోజనములు బోధపడినట్లు కానంబడదు.

ఘనుల చరితలు వినుకంటెఁ గనుట వలనఁ
గలుగు మే లెక్కుడుగ నని తలఁచి రూప
క ప్రయోగ విధానంబు గలుగఁజేసి
రార్యజనములు లోక హితార్థు లగుచు.

అతులిత నీతి దాయకములైన
కథాంశములొప్ప దృశ్యపుం
గృతుల రచించు చుండుట
ప్రకృష్ట పథంబు కవీంద్ర కోటికిన్."

అవతారిక లోనిది కల్పిత కథయని నిర్ధరించియు, అప్పకవి వ్రాతలను శంకించియు, ఈ నాటక కర్త తిరుగ దీనిని రాజమహేంద్రవర మేలిన రాజరాజ నరేంద్రునకే అతుకుపెట్టి, సారంగధరుని నన్నయ్య శిష్యునిగ జేసియున్నాడు. ఈయన చేసిన మార్పులను వివరించుటకు ముందు, సారంగధర చరిత్రము ప్రసిద్ధమే కావున చిత్రాభ్యుదయ కథ వ్రాయుట యవసరము.

రాజమహేంద్ర వర మేలు రాజరాజ నరేంద్రుడు, కుమారుడు సారంగధరుడు, ద్వితీయ మంత్రి హరిశర్మ ప్రథమ మంత్రియగు గుణదేవుని కుమారుడు సుబుద్ధియు నానా దేశపు రాకొమార్తెల చిత్ర పటములు చూచు చుండిరి. అందులో నొక యువతి రూప విలాస మెల్లర నాకర్షించెను. ఆమె కళింగ రాజ సుతయని ప్రదర్శకు డెఱిగించుటకు ముందే యువరాజు, సుబుద్ధి సత్వరముగ రణరంగమున కేగవలసి పోయిరి. హరిశర్మకు గుణదేవునిపై స్పర్ధ. అప్పుడు గుణదేవుడు తీర్థయాత్రల కేగి యుండెను. అతడు వచ్చునంతలో రాజును వశంవదునిగా జేసికొన నెంచి, హరిశర్మ అందుల కుపాయముగ తన ప్రజ్ఞ చూపి కళింగ రాసుత యగు చిత్రాంగిని తెచ్చి రాజునకు వివాహము చేయవలెనని సంకల్పించెను. రాజరాజం దుఃకు మనసా విముఖుడై యుండియు, హరిశర్మ యాంతర్యమును పసిగట్టి ఆశ్చర్యపడి, తగిన ప్రాయ

ప్తత్రమును కళింగరాజే కావించునని యెంచి వివాహ ప్రయత్నముసేయ ననుమతించెను.

హరిశర్మపోయి, వారికి సారంగధరుని చిత్రపటముచూపి, ఆధారము లేనిదే అతని ఖడ్గమునకు వివాహము చేయించి, వధువును కొనివచ్చుచుండగా, ఆవలకు చిత్రాంగిని వలచి విఫలుడైన విజయభూపతి యనువాడు ససైన్యముగా హరిశర్మను, పరివారము నాక్రమించెను. చిత్రాంగి మాత్ర మెట్లో తప్పించుకొని కతిపయ పరివారముతో రాజమహేంద్రవరము చేరుకొనెను.

అచ్చట విడిసిన వెనుక ఉద్యానవనమేగి, అజ్ఞాత సుందరిని వలచి వలవంతల వేగుచున్న సారంగధరుడు తన మనోగతము వయస్యుడగు వైశ్వానరునితో చెప్పుకొనుచుండగా వినిరి. ఆ పిమ్మట ఒక పరిచారిక వలన చిత్రాంగి వృద్ధ రాజునకై వరియింపబడినట్లు తెలియరాగా, చిత్రాంగియును, సఖియు కావలెనని రాజు మోసముచేసెనని భావించిరి. వెంటనే చిత్రాంగి ఒక మాసము దినములు కన్యాగౌరీ వ్రతము మిషపెట్టి రాజ దర్శనము పరిహరించుటకు ఈలోపుగా సఖి పురుషవేషమున యువరాజు సఖ్యము సంపాదించి అతని సహాయము నర్థించుటకు నిశ్చయించుకొనిరి.

అనుకున్న ప్రకారము సఖి యువరాజుతో మైత్రి నెఱపి, యొకనాడు పాము కాటువేసినట్లు అభినయించి, తత్ప్రతిక్రియ నాచరించు యోగిని యొకతె కళింగ రాసుత విడిది కడనున్నదని నుడివెను. యువరాజు అంతవరకు చిత్రాంగి తండ్రిని వివాహమాడనున్నదనియే యెఱుగును కాని ఆమెయే తన హృదయేశ్వరి యని యెరుగడు. యోగినిగా నటించిన మరియొక సఖి అతనికి చిత్రాంగితో సమావేశమును సంఘటించెను. అంతట నాతడామె మూలమున యావద్వృత్తాంతమును తెలిసికొని, తండ్రియే ఆ పని చేయించెనని భ్రమపడి, తాను చేయగలిగినది లేదని ఆమెను తిరస్కరించెను. "మీ పటమే చూచితిని, వరించితిని; మీ ఖడ్గమునకే వివాహము జరిగినది నేను మీ పత్నిని" అని చిత్రాంగి వాదన. సారంగధరుడా వాద మామోదించకపోగా నామె ఖిన్నయై ప్రాసాదముపై నుండి గోదావరి లోనికి దుమికెను. దూకుచు నామె "నాయీ బలవన్మరణమునకు మీరే కారణభూతు" లనెను. దానిని బట్టి సారంగధరునిపై వ్యవహారము నడిపిరి. తండ్రి దుర్ణయము బయటపడునని సారంగధరుడు మౌన ముద్ర తాల్చి శిక్షితుడగుటకు సిద్ధపడెను.

తీర్థయాత్ర కేగిన గుణదేవుడు తిరిగి వచ్చుచు రాజు చిత్రాంగిని వివాహమాడునని, ఆమె వచ్చి నగరమున నున్నదని తెలిసి, ఇది ఏమని శంకించి, ప్రచ్ఛన్నముగానుండి చిత్రాంగిని రక్షించెను. సారంగధరుని శిక్ష తప్పించెను. నాటక ప్రదర్శనము వంకబెట్టి రాజును, అప్పటికి విజయభూపతి చెఱనుండి విడిపింపబడిన హరిశర్మను మీననాథు నాశ్రమమునకు రప్పించి జరిగిన వృత్తాంతము వెల్లడిచేసెను. రాజరాజు జరిగిన దానికి వగచి, చిత్రాంగి సారంగధరులకు పెండ్లి చేయించెను. హరిశర్మ నిజ మొప్పుకొనుటచే రాజుపై గలిగిన నింద తొలగినది.

ఈ కథ ఒక్క సంశయము లేకున్నచో చాలబాగున్నది. అది హరిశర్మ యొంది ధైర్యము మాత్రమే గాని ఏ కొంచెము దూరదృష్టియును లేని ఈ కపట తంత్రమునెట్లు పన్నెను? అదియునుగాక రాజరాజనరేంద్రునివంటి ఇంగితజ్ఞుడగు ప్రభువు "కావలసిన కార్యము కళింగరాజే తీర్చు" నన్న లఘువైన ధోరణిలో ప్రవర్తించెననుట ఏమైన ఆమోదయోగ్యమా?

ఈ నాటక నిర్మాణమున కవిపై సంస్కృతనాటక నిర్మాతల ప్రభావ మెక్కువగ కన్పట్టుచున్నది. మొదటి అంకమున చిత్రపట దర్శనము, చివర అంత

ర్నాటకము_మధ్యన న్యాయస్థానమున సారంగధరుని విచారించుట, వధ్య స్థానమునకు గొనిపోవుట మున్నగు ఘట్టములందు మృచ్ఛకటికము. ఉత్తర రామ చరితము మున్నగువాని ఛాయలు గోచరించును. నాట కాంతమున అమృత రస నిర్వాహణమునకు తప్ప అంతర్నాటమున కెక్కువ ప్రయోజనమున్నట్లు లేదు.

మొదటి ముద్రణమునందుకంటె రెండవ ముద్రణమున దాదాపు మూడవ వంతు తగ్గింప బడినది. మొదటి దానియందలి పద్యముల, పాత్రముల సంఖ్య, సన్నివేశముల దైర్ఘ్యము రెండవ కూర్పున లేవు. పాత్ర పోషణమున కూడ కొలది మార్పు లున్నవి. మొదటిముద్రణమునందలి రాజరాజు హరి శర్మచే ప్రోత్సహింపబడి, "ఈయన పలుకులచే నాకు గళింగ రాజ పుత్రి యెడ నభిలాషయు, నాశయుగూడ మొలక లెత్తుచున్న"వనుకొని, రెండవ ముద్రణమున ఈ పద్ధతి విరమించినాడు.

మిత్రుల కోరికపై నీయన మొదటి ముద్రణము తరువాత చిత్రాభ్యుదయ మందలి స్త్రీ పాత్రలకు గూడ పద్యములను వ్రాసి, కొన్ని మంచి మట్లతో చక్కని కీర్తనలు రచియించి, చిత్రాభ్యుదయాను బంధమన పేర ప్రత్యేకము నచ్చువేయించెనట. ఆ అనుబంధమునందే నాటకమంతయు నొక రాత్రి ప్రదర్శింప లేనివారే యే భాగములను విడిచిపెట్ట వచ్చునో కూడ తెలిపెనట.

రెండవ కూర్పులో రత్నాంగి పాత్రకు పద్యము లున్నవి. ఇవి బహుశః ఈ అనుబంధములోనివే కావచ్చును. మొదటి ప్రతియందలి న్యాయస్థాన రంగం ధర్మవరము వారి నాటకములోవలె, కొన్ని యెడల నంతకంటె విపులముగ నున్నది. ఇది చదువుటకే విసువుగా నున్న దన్నప్పుడు ప్రదర్శనము మాట చెప్పనేల? రెండవ ముద్రణ ప్రతి ఈ విషయమున చాల వరకు నయము.

మొత్తముమీద ఈ నాటకము మంచి యుద్దేశముతో చేసిన చక్కని ప్రయత్నము. ఆ ప్రయత్నమున కవి చాలవరకు కృతకృత్యుడయ్యె నన వచ్చును

పద్మ వ్యూహమీయన పౌరాణిక నాటకము. భారత కథలో కొన్ని యంశములను శంకించియే ఈయన ఈ పద్మవ్యూహమును వ్రాసెను.

ద్రోణుడు ధర్మజుని పట్టియిచ్చుటకై ప్రతిజ్ఞ చేసి కదా పద్మవ్యూహము నేర్పరచెను; అంతటి వాని శపథము నెగ్గనే లేదు. పైగా, ధర్మరాజున కా వ్యూహ భేదనమే తెలియదే, అతడు అందు ప్రవేశించు నను టకు, తిన్నూలముగా పట్టవచ్చు ననుకొనుటకు అవకాశ మెక్కడిది? అభిమన్యుని వధకు ప్రతిక్రియగా, ద్రోణాదుల నెల్లవీడి, అర్జునుడు సైంధవుని జంప శపథమేల బూనెను? ఇది అన్యాయము కాదా? ఇవి ప్రధాన శంకలు.

ద్రోణుడు ప్రత్యేకించి, ధర్మరాజును పట్టుటకై పద్మ వ్యూహమును పన్నలేదు. తన్ను సేనాధిపతిగా జేసినందులకై ప్రీతుడై యాతడు రారాజును వరము వేడుకొమ్మనెను, అతడే ధర్మజుని పట్టి యిమ్మనెను. అర్జునుడు సమీపమున లేకున్న పట్టెదనని ద్రోణుడు ప్రతిజ్ఞ చేసెను.

మొదటి నాటి యుద్ధమున అర్జునుడు రణరంగమున నుండి, ద్రోణునికి చిక్కనంత పనియైన తరుణమున ధర్మజుని విడిపించెను. రెండవనాడు సంశప్తకులు అర్జును నెడగలుగ గొనిపోయిరి, ఆ నాడు ధర్మరాజు ద్రోణునికి భయపడినవాడై దూరదూరముగా మసలు చుండెను. రెండుసార్లు ద్రోణుడు వచ్చి పైబడినప్పుడు కైతవమున పారిపోయెను, మూడవనాడును అర్జునుడు దూరమున యుద్ధము చేయుచుండెను. ఆనాడు గురుడు పద్మవ్యూహము తీర్చెను, ఆనాడు అభిమన్యుని విజృంభణము మూలమున నెవ్వరికిని ఊపిరి సలుపలేదు.

వాల్గవ నాడు సైంధవుని కాచుకొను ప్రయత్నము
తోనే సరిపోయినది. అయిదవ రోజున సాత్యకి
మున్నగువారు విజృంభించిరి. పైగా అర్జునుడు
యుద్ధ రంగమున నున్నాడు. అంతటితో ద్రోణుని
శథయే ముగిసెను కదా! కావున అంతటి వాని శప
ధము వ్యర్థము కావలసిన దేనా అన్న ప్రశ్న లేదు.
అదియును కాక అర్జునుడు కొరత లేకుండ. అభిమ
న్యుడు గురుని ప్రతిజ్ఞా నిర్వాహణమున కాటంక
మయ్యెను. అది అభిమన్యుని గొప్ప తనమును వెల్ల
డించు చున్నది. ఇక సైంధవ వధకై అర్జును డేల
ప్రతినచేసెనో భారత కథ స్పష్టముగానే వివరించు
చున్నది. "బాలు నొంటి నేల పంపితిరి? తక్కిన
వారేమైరి?" అని అర్జునుని ప్రశ్న. "మేము అంద
రమును కోరినది అభిమన్యుడు దారి చేయవలెనని
మాత్రమే. మేము వెనువెంట చొరనెంచితిమిగాని
సైంధవు డడ్డు పడెను" అని ధర్మరాజు వివరించెను.
ఆ కారణమున అర్జునుని క్రోధము అతనిపై ప్రస
రించెను. ద్రోణునిపై పగ బూనలేదే మన్న. ఆయన
చావు ధృష్టద్యుమ్నుని చేతిలో నున్నదనుట యెల్లరు
నెరిగిన విషయమే. కర్ణునిపై పగ మున్నే యున్నది.
సైంధవుడు అల్పుడే. ఒకసారి వానిని నిగ్రహిం
చుట, పోనీలెమ్మని జారిపడుట యైనవి. వాడు మరల
నీ రీతిగ చేసెననుటచే వానిపై నింత క్రోధము.

సైంధవుడు - రబలమున పాండవుల నాపెనుసరే,
తక్కిన విరటాదులేమైరి' అని కవి ప్రశ్నవేసికొని.
సైంధవునకు హరుడు సమ్మోహనాస్త్రము ప్రసాదించి
నట్లు కథ మార్చెను. శకుని ఆలోచనము ననుసరించి.
యిందు ఎవరు ధర్మరాజును పట్టియిత్తురో వారికి
సైన్యాధిపత్యమని. దుర్యోధనుడు ప్రకటించుట.
శపథముచేసి ద్రోణుడు సేనాపతి యగుట జరిగినట్లు
కథ దిద్దెను. ఇట్లే మరికొన్ని మార్పులు లేకపోలేదు

మరి సైంధవుని వధించుటకు అర్జునుడేల పూనెనో
చెప్పుటకై. వేణీసంహార నాటకచ్ఛాయను సుభద్రా
దేవి దాసి కథనమును కల్పించినాడు. సైంధవ పత్ని
సుభద్రకు "నీపతి నాకుమారుని వధించెనని సంతో
షించు చున్నావేమో! నా పతి నీసుతుని హతమార్చు"
నని సందేశ మంపెనట! అందుకు బదులుగా ఆ దాసి
"అట్లని నేను సుభద్రతో చెప్పిన నీకు పుత్రశోక
ముతో పాటు పతిశోకము కూడ కల్గునేమో. ఆలో
చించుకొ"మ్మనెను. అనుచే అర్జునుడు సైంధవుని
"రేపో, మాపో" చంపెదనని ప్రతిజ్ఞ చేసెను. తరు
వాత సైంధవుడు మరణింపనున్న అభిమన్యుని
దారుణముగా, నిష్కారణముగా పొడిచినట్లు కూర్ప
బడినది. దీనితో అర్జునుని క్రోధము ద్విగుణీ
కృతమైనది.

ద్రోణుని శపథము వమ్ము కాలేదనుటకై ఈ కవి
ధర్మజుడు తమ్మి మొగ్గరము జీల్చుట కేగి ఆతనికి
చిక్కినట్లు. పెద తండ్రిని విడిపించుటకే అభిమన్యుడు
యుద్ధమున కేగినట్లు వ్రాసెను.

ఈ నాటకము నందలి ప్రస్తావనలో వీరాద్భుత
రసము లేపు మీరునదే యుత్తమ రూపక మని కవి
పల్కించెను. నిజమునకు యుద్ధవీరము ఉజ్జ్వల రస
మగుటచే తన్నిర్వహణము కొంత సులభము. కాని
కవి ఈ నాటకమున కొంత అనవసరపు కాండ పెంచి.
రసభంగములు కావించి యున్నాడు. అందు ప్రధాన
ముగా పేర్కొనవలసినది ఆనాటి రాజకీయ పరిస్థి
తులు ధ్వనించునట్లుగా స్వారాజ్యోద్యమపు గొడవ
పెంచి వ్రాయుట: భీష్ముని మరణానంతరము యుద్ధ
క్రియయందు అర్జునుడు నిరుత్సాహితాగా కృష్ణు డాత
ని ఉద్బోధించుచు నిట్లుచెప్పును:

పౌరుషంబు త్యజించి బ్రతికి యుండుట కంటె
దొలుదీవి వారికి దాసగు కలదె?
పూర్వుల విఖ్యాతి బూది గల్పుట కంటె
నాశ్య సంతతి కమర్యాద కలదె?
ఆయుధ దారిద్ర్య మనుభవించుట కంటె
భారతీయులకు లోపంబు కలదె?

ఆత్మ గౌరవముపై నాఘ్రపీడుట కంటె
హైందవులకు మానహాని కలదె?
రాజ్య మెల్లను బరుల కర్పణము చేసి
మగతనము చంపుకొని, కీర్తి మాపుకొని, య
హర్నిశలు పొట్ట కొరకు దాస్య మ్మొనర్చు
కంటె మనజాతి కిక గళంకంబు గలదె?

ఇట్టి వ్రాతలు ఈ నాటకమున పెక్కు తావుల నున్నవి మొదటి అంకమున కర్ణాశ్వత్థామల సంవాదమున బ్రాహ్మణాబ్రాహ్మణ వైరుధ్యపు ప్రశంస వెంచినాడు. ఇవి కాక ఎందుచేతనో ఈయన దాదాపుగా ఈ నాటకమునందలి అన్ని పాత్రములచేతను "న్యాయములు" ఎక్కువ పలికించినాడు. అవియును ఎక్కువ ప్రచారములో నున్నవి కావు. దధిద్రవీహి న్యాయము, అనాబూ పాషాణన్యాయము, అగ్నివర్షి న్యాయము, మున్నగునవి.

ఈ నాటకము 1919లో ప్రచురింపబడినది. ఆ సంవత్సరపు దొరతనము వారి నివేదికలో, ఆ సంవత్సరము ప్రకటింపబడిన యాంధ్ర గ్రంథము లన్నిటిలో నిది అగ్రగణ్యమైనదిగను, అనేక విశేషములు కలదిగను శ్లాఘింప బడినదట. శ్రీశ్రీశ్రీ విజయనగరము మహారాజా వారు దీనిప్రథమ ప్రయోగగౌరవము దక్కించుకొనిరని, సర్వజన ప్రదర్శన సౌలభ్యము కొరకొక యంకము తొలగింప బడినట్లు కవి 1922వ సం. ప్రతిలో తెలిపి యున్నాడు. (ప్రథమ) ప్రపంచ సంగ్రామము ముగిసి, శాంతి సంఘటిల్లి యభ్యుదయమావహిల్లినందుకై ఆ సంధింప సమావేశమైన వారి వినోదము కొరకు దీనిని ప్రయోగించినట్లు ప్రస్తావన వలన తెలియు చున్నది.

కాళ్ళకూరి వారి నాటకములలో అధిక ప్రచారము సంపాదించు కొన్నది చింతామణి. ఇందలి కథ కృష్ణకర్ణామృత కర్తయగు లీలాశుకునికి సంబంధించినదిగా నున్నను, ఈ రూపకము మొత్తము మీద సాంఘికముగానే కన్పట్టును.

లీలాశుకుని చరిత్రమిట్టిదని స్పష్టముగా చెప్పుట కారణములు లేవు. "పండిత పరంపరగా వాడుకొనం బడు విషయములంబట్టి కాక యితని జీవిత విషయములను వ్రాయుటకు వేరొండాధార మంతగా కానిపింపదు. ఇత డాంధ్రదేశమున శ్రీకాకుళ పురవాస్తవ్యుడని ప్రతీతి కలదు. ఇతని జీవించి యుండిన కాలమిదియని నిశ్చయించుటకు నాధారము లింత వరకు గానిపింప కున్నవి. ఈ గ్రంథము శక్తిరస ప్రధానమగుటంబట్టి యిందును గవి చరిత్ర వ్రాయుటకు నిదర్శనము లంతగా గనుబట్టవు. ఇందలి ప్రథమ శ్లోకమగు చింతామణిర్జయతు... అను దానికింగల వ్యాఖ్యయందు నితడు చింతామణి యను వేశ్యయందాసక్తుడై యుండెననియు, నావేశ్య యితని విద్యావిలసనమును, గవితా పటిమయును వ్యర్థములగుటం జూచి సోమగిరి యను గురువు నాశ్రయింప జేసినదనియు, నితండా సద్గురూత్తముని యనుగ్రహము వలన మంత్రోపదేశము నొంది, తన్మంత్రజప ప్రభావమున శ్రీ కృష్ణమూర్తి సాక్షాత్కారము బడసెననియు తెలియ వచ్చుచున్నది." అని శ్రీ కృష్ణ కర్ణామృత పీఠికయందు తంజావూరు తేవప్పెరుమాళ్ళయ్యగారు వ్రాసియున్నారు.

"వ్యభిచారములో సంచరించు యువకుల తల్లిదండ్రులకును, బంధు మిత్రాదులకును వేమన, లీలాశుకుడు, పుండరీకుడు మొదలగువారి బాల్యచరిత్రలు కొన్ని యాశాంకురములను గల్పింపవచ్చును గాని మనకు నిశ్చితమైన చరిత్రాధారములు లేని పట్టుల మహామహుల జీవితాంశములో దుష్కీర్తి చేర్చుటొక గౌరవమైన పని కాదు. లీలాశుకుని బాల్య చాపల్యమును, తరువాతి గోవింద పదానురక్తిని చిత్రించుటకీ నాటకము రచింపబడినట్లగపడదు వెలయాంధ్ర

దిట్టుటకును, వారి లోపముల వెలిబుచ్చుటకును ఈ నాటకము ముఖ్యముగ గూర్పబడినది," అని నాట్యాం బుజములో పురాణం సూరి శాస్త్రిగారు దీనిని విమ ర్శించినారు. ఇందలి పాత్రములను, సన్నివేశములను సంగ్రహముగా పరిశీలించి, ఆయన "ఒక కులమునకు విషాకరణమైన నింద నారోపించుచు, సంఘోప కారకమైన వడుపు వృత్తియం దసూయ కలిగించుచు, లీలాశుకుని దివ్య చరిత్రకు కళంక మాదేశించుచు, వినీతికి కుదురై నీతి ప్రదానముకన్న నీతి భ్రంశమే ఫలముగ వర్తిల్లు నీ చింతామణీ నాటకమును ఆంధ్రులు సత్వరముగ బహిష్కరింప వేడు చున్నాను" అనియు వ్రాసిరి.

ఈ సందర్భమున ఒక విషయము మాత్రము నిజమని యొప్పుకొనవలెను. సూరి శాస్త్రి గారు చెప్పి నట్లు బిల్వమంగళుని భక్తి పరిణామ మూహించి, మరి యొక కృష్ణకర్ణామృతము తెలుగు దేశములో రచి యింప దగిన తపస్సంపన్ను లెవ్వరును ఈ నాటకి ములను చూడబోవుట లేదు, చింతామణిని జూడబోవు వారు ఆ నాటకములో మొదట నుండి తుది వఱకు ప్రధాన కథాంశమైన వేశ్యావిట సంయోగ శృంగార విరంభమును, భోగపు కులమును తిట్టుటను జూడ నేగుచున్నారే కాని బిల్వమంగళుని, లీలాశుకోత్తమ గౌరవము జూచుటకు వెళ్ళుటలేదు. కాని ఇది గ్రంథ కర్త దోష మనరాదు గదా!

నాటక కథ యోగ్యత మాట విడిచిపెట్టి నాటక నిర్మాణమును పరిశీలించినచో ఇది అగ్రశ్రేణికి చెందిన నాటకములలో నొకటి యని చెప్పవచ్చును. ఇందలి పాత్రములన్నియును సజీవములై అలరారు చున్నవి. ఈ నాటకమునందలి సుబ్బిశెట్టి పాత్రము మిక్కిలి రసవంతమైనది. చింతామణి "దూరము - దగ్గరకు వచ్చితివా, దవడపళ్ళు రాలగొట్టెద నని కసురు కొనగ, "దూదోయ్ దూర, అందులో నోమాట అను వెట్టావు! సేత్తోనో - సెప్పుతోనో - సెప్పులే"దని చతు రోక్తులాడిన సరసుడు. సాని కొంపల చుట్టు తిరిగి సన్యాసియై పెసరట్లమ్ముకొనుచు, చిత్ర గనపడగానే, "కాసంత పెసరట్టు ముక్కైడదావంటే కన్నాడుసు కున్నా కా పణ్ణే కాపడవేం!" అని విలవిల లాడిన రసికుడు. చింతామణి ఎవరి సొమ్ములు వారి కిచ్చి వేయుచున్నదని విని యెగురుచు "అయితే ఇంకేంవీ! మల్లా వో యెలు గెలిగానన్న మాటే" అని సంతుష్టు డయిన ఆశాజీవి.

వేశ్యలను, వారి వృత్తిని తెగుడుటయందు కవి కొంత 'అతి'గా పోయిన మాట వాస్తవము. కాని యిది ఆ నాటి పరిస్థితులను వ్యాఖ్యానించు చున్న దను మాట మరువరాదు పాత్రోచితముగా కొన్ని యెడల వాడుక భాష మనోహరముగా వ్రాయబడినది. మరి యొక విశేషము ఇందా వాడుక భాషలో పద్యములు కూడ కవి వ్రాసి యుండుట. శృంగార శాంతములు రెండును బాగుగనే పోషింపబడినవి. కాళ్ళకూరి వారి నాటకములన్నిటిలో పద్య రచనమందు ఉత్తమముగా నున్న దనవచ్చు.

ముఖ పత్రమునం దీ చింతామణి ప్రథమాంధ్ర ప్రకరణ మని ముద్రింపబడి యున్నది. తక్కిన నాటకములలోవలె నిందును కవి అంతరిక కూర్చి యుండ వచ్చునుగాని ఇటీవలి ముద్రణములందు ఒక కాగితము దండుగ కాకుండ ప్రచురణ కర్తలు దానిని తొలగించి యుందురు. ప్రస్తావనను బట్టి ఇదియును "ప్రపంచ దాహక సమరవహ్ని" కాంతిలిన వెనుక వ్రాసినట్లు కనబడు చున్నది.

ఈయన వ్రాసిన మరియొక చక్కని నాటకము వర విక్రయము. దీనిని గూడ కవి ప్రకరణ మని పేర్కొని యున్నాడు పది యంకముల ఈ రూపకము వరశుల్క దురన్యాయ దూరీకరణమునకై రచింప బడి నది. కన్యాశుల్కము నుండి సమాజము వరశుల్కము

నకు పయనించినది. కన్యనేల కంటిమా యని వ్యధ పడుకాల మది.

అట్టి యెడ "కాల విహితమై" యీ కావ్యము వెలువడినది. ఇద్దరు ఆడుపిల్లల తండ్రి పురుషోత్తమరావు కట్నము లియ్యరాదని పట్టుదల గలవాడయ్యె. చివరకు తప్పక పెద్ద కుమార్తెను సింగరాజు లింగరాజుగారి దత్తపుత్రుని కిచ్చుటకు సంబంధము నిశ్చయించు కొనెను. లింగరాజు అన్న "అంతగా మన సైనచో అలుక పాన్పుమీద అన్నిటితోపాటు ఫవుంటెన్ పెన్నుగూడ నత్తవారి నడిగి పుచ్చుకొనవచ్చును'' అని కుమారునికి నూరిపోసెడు అధునాతన అర్థశాస్త్ర వేత్త. ప్రాజ్ఞురాలైన ఆ వధువు తన పెండ్లికై తండ్రి ఉన్న ఆస్తి ఊడగొట్టుకొనుటకు సహింపలేక, వరశుల్కమాడు పుట్టువునకు అవమానమని భావించి, అంతరాత్మ సహింపని పని కొడబడుటకంటె జచ్చుటే యుత్తమమని ఆత్మహత్య కావించు కొనెను. కాని అప్పటికే, అనగా పెండ్లికి ముందే లింగరాజు కట్నముడబ్బు పూర్తిగా వడినేసి పుచ్చుకొనెను. ఆడబ్బు వాపసు చేయుట ఆతనికిష్టము లేక పోయినది. పురుషోత్తమరావు రెండవ కుమార్తె కమల ఆ సంబంధమున కంగీకరించి, వారికి ప్రాయశ్చిత్తముగావింపనిశ్చయించుకొన్నది. పెండ్లిలో లింగరాజు తన వద్ద తాకట్టుకై వచ్చిన నగలను కోడలికిపెట్టి కార్యము దాటించినాడు. కమల ఆ నగలు తనవద్దనే జాగ్రత్త చేసికొని, కాపురమునకు వెళ్ళుటకు మొరాయించెను. లింగరాజు తత్తరపడి కొడుకు పేర దావావేయించెను. కమల స్వయముగా కోర్టులో వాదించుచు లింగరాజు ముందు జాగ్రత్తపడి నడిపిన వేలము, కట్నములో పుచ్చుకొన్న బజానా, అగ్రిమెంటు మున్నగు తంతు వివరించి ఆతనిని నవ్వులపాలు చేసెను. అంతటితో సిగ్గు తెచ్చుకున్న లింగరాజు కొడుకు తన దావా రద్దు చేసికొనెను. ఎల్లరును చివరకు వరశుల్కాచారమును గర్హించిరి.

ఈ నాటకములోని మౌలిక కథాసంవిధానము విశేషమైనది కాకపోయినను, తత్కాలపు పరిస్థితులనేకములను కొన్ని పాత్రలచే చెప్పించు చుండుటచే ఇది రంగస్థలముపై మిక్కిలి రక్తికట్టుట కవకాశమున్నది. సార్వకాలిక రంగస్థల నాటకములలో ఇది ఉత్తమ శ్రేణికి చెందవలసినది కాని కవి దీనిలో కొన్ని యెడల సర్వాంగ సౌష్ఠవమునకు భంగకారణమగు తాత్కాలిక రసభావ విస్తృతిని గూర్చినాడు. దానితోపాటుగ తన కాలమున తానుచూచిన సమాజమును గూర్చి తన యభిప్రాయములను వెలువరించుటకై పాత్రలను అక్కడక్కడ చుట్టుదారులు త్రిప్పినాడు. మొదటి అంకములోనే నాటి కాలేజి విద్యార్థుల ప్రవర్తనలను విమర్శించుటకై, పురుషోత్తమరావును అల్లుళ్ళ కొరకు కాళ్ళరుగునట్లు కాలేజీలలో త్రిప్పించినాడు।

విద్యార్థి లోకపు వింత ప్రవర్తనలు, సంఘసంస్కారపరుల నిజతత్త్వములు, అల్లుళ్ల ఆగడములు, ఆడ పెళ్ళివారి అగచాట్లు, తాలూకా బోర్డు పదవులను సంపాదించి జగత్ప్రభువులైన వారి కొందరి రాజసము, ఇవి అన్నియును ఈ నాటకమున సందుచేసికొనినవి. కొన్ని పాత్రముల కీ నాటకమున కవి వ్యావహారికమే నని భ్రమకొలుపునట్టి గ్రాంథిక భాష వాడియున్నాడు. మిక్కిలి సౌలభ్యముతో ఆంగ్లసమసమ. ఆంగ్లభవ పదములు వాడి పద్యములు వ్రాసియున్నాడు. పాత్రములచేత అక్కడక్కడ పలికించిన భావములు, సందర్భ శుద్ధి, ఉక్తివైచిత్ర్యము కలిగి అహ్లాదకరముగ ఉన్నవి.

అప్పుసంగినవాడు, అల్లుడు, అద్దెయింటి యజమాని, శిక్షమిచ్చువాడు, కులవినోది, పన్నులుకూర్చువాడు, పురుషులకు పుస్తెకట్టని మగలట। కొడుకు పుట్టి చదువు కొఱకు తాతలనాటి మడులు, మాన్యములు తుడిచివేయగా కూతురు అవతరించి కొంపలు గోడులమ్మించుచున్నదట పెండ్లిలంచమునకు। బిడ్డల సుఖమిదియట।

ఈ నాటక మందలి సింగరాజు లింగరాజు పాత్ర ఒక చక్కని పాత్ర. ఇందు జీవ చైతన్య మున్నది. అతడు లోభి. పైగా దత్తపుత్రుడు. చిన్న వయస్సులో నున్న రెండవ భార్య ఈ కూడిక చమత్కారముగ నున్నది కాని కవి యిట్టి పాత్ర పోషణమునందే జాగ్రత్త చూపవలయును. తానెంత కృపణుడైనను ఎవడును తనకు తానే ఆ విషయమును బాహాటముగా చెప్పుకొనడు. ఇనప పెట్టెముందు నిల్చి లక్ష్మీస్తుతి లింగరాజువలె ఇట్లు చేయడు. "నా ఇంటనే యుండి నా పూజలంగొంచు, నే ఇంటి కే నంపినం బోయి యా యిల్లు మట్టంబుగావించి, నాయింటికిందెచ్చి నా కిచ్చు చుండంగదే!" అని

ఇప్పుడు లభించుచున్న ప్రతులలో కవి వ్రాసి కొనిన అవతారిక లేకపోవుటచే ఇది సరిగా నెప్పుడు మొదట ముద్రింపబడినదో ప్రయత్నించినగాని చెప్ప లేము కొంత కాలము ఈ నాటకము కన్యాశుల్కమున కజ్జీగా రంగస్థలముపై నిల్చినట్లు తెలియు చున్నది.

మధుసేవ కూడ సాంఘిక నాటకము. దీని అవతారికను బట్టి 1-5-26 న ఇది ముద్రితమైనట్లున్నది. ఈ నాటక రచనను గూర్చి అవతారికలో నీయన ఇట్లు చెప్పికొనియున్నాడు.

"మన దేశమున కిప్పుడు మద్యపానము మహత్తర శత్రువై యున్నది".... ఈ దుర్వ్యసనము హరించి, ఈ సొమ్ము మిగిలినచో మన దేశము మహైశ్వర్యముతో దుల దూగదా! ఇప్పటి నేరములు ఇప్పటి హత్యలు ఇప్పటి కోర్టులు ఇట్టె రూపుమాయవా! ఇంత కన్న స్వరాజ్య మిక నేమున్నది! కాబట్టి ఈ ప్రబల శత్రువును భస్మీకరించుటకై ప్రయత్నించ వలసిన బాధ్యతను ప్రతి భారతీయుని యందును గలదు. ఈ రూపముగా నా బాధ్యతను నిర్వర్తించుకొను తలంపుతో నే నీ రూపకమును వ్రసినాడను...

పాత్రౌచిత్యము కొఱకును, పామరజన సుబోధము కొఱకును గావించిన భాషా సాంకర్యముల నేమి ప్రమాదముల నేమి పండితులు మన్నింపగలరని భావించుచున్నాడను...."

రఘునాధ రావను జమీందారుడు "సకల సుగుణ రాశి" దురదృష్టవశమున మద్యపానమున కలపడుట, దానిపై దుస్సాంగత్యము, వేశ్యాసంపర్కము, విలుగుట సంభవించును. దానితో పండువంటి కాపురము చెడెను. జమీ నాశనమైపోయెను. భార్య మంచితనము అతనిని కొంత మార్చెను. అతడు చేజారిపోవుచున్నా డన్న భయముతో వేశ్యయును, అతనిని చెఱచిన మిత్రుడును కలిసి చేసిన కుట్రకు అతని ఇల్లాలు ఆహుతియైపోయినది. ఆమెను చంపినా డన్న నేరము అతనిపై పడినది సార్థక నామధేయుడగు విశ్వాస రావన్న అప్తుని సహాయమున అతని నిర్దోషిత్వము రుజువైనది. దానితో అతడు పశ్చాత్తప్తుడై మద్యపాన నిషేధ ప్రచారమునకు జీవిత మంకితము చేసెను

కవి యొక్క ఇతర సాంఘిక రూపకములందు వలె దీని యందు అంతగా సమకాలీన జీవితమును ప్రతిబింబించు ప్రయత్నములేదు. ఆద్యంతము మద్యపానము వలన నష్టములను చిత్రించు ప్రయత్నము జరిగినది. వేశ్య ప్రవేశముతో చింతామణిలో వలె మరల వేశ్యా సంపర్కమునందలి హేయతను ప్రదర్శించుట యారంభమైనది.

ఈ నాటక రచనలో రచయిత చేయి తిరిగిన దనము కొంత కన్పడుచున్నను చింతామణి, వర విక్రయములందలి నైపుణ్యము కొఱతగా నున్నది. రఘునాధరావు వృత్తాంతమందు ఆది, మధ్య, అంతము లందలి స్థితి పై రుధ్యము మూలమున ఈ నాటకము మిక్కిలి రంజకమైన మద్యపాన దుష్ప్రభావమును బాగుగా చాటు చున్నది.

మరజన సుబోధము
సాంకర్యముల నేమి
మన్నింపగలరని
దు "సకల సుగుణ
నమున కలవడుట,
్యసంపర్కము కలు
ండువంటి కాపురము
భార్య మంత్రితనము
చేజారిపోవుచున్నా
అతనిని చెఱచిన
కు అతని ఇల్లాలు
ంపినా దన్న నేరము
ధేయుడగు విశ్వాస
అతని నిర్దోషిత్వము
శ్చాత్తప్తుడై మద్య
జీవిత మంకితము

క రూపకములందు
కాలీన జీవితమును
ఆద్యంతము మద్య
తించు ప్రయత్నము
చింతామణిలో వలె
హేయతను ప్రద

యుత చేయ తిరిగిన
చింతామణి, వర
కొఱతగా నున్నది.
ది, మద్య, అంతము
యమున ఈ నాటకము
న దుష్ప్రభావమును



ఈ నాటకమున క్రింది తరగతి శ్రాగుబోతు రంగడు. పై తరగతివాడు కథానాయకుడు ఈ పై తరగతి వారిలో నూటికి తొంబది మంది వైద్యుని వలన వక్రించినవారేనట. "మద్య సుందరికి గన్న తండ్రి వైద్యుడు, వెలయాలు తల్లి, వైష్ణవుండు చెలికాడు, తద్వర్తకుండు దూత, జారులుం జోరులు పిశాచరులు, మంత్రవాదులుం జూదరులు నటుల్ వలపు మగలు" నట.

కాళ్లకూరి వారు రచించిన ఈ నాటకములలో చిత్రాభ్యుదయము (1909) నకు పద్మవ్యూహము (1919) నకు మధ్య వ్యవధి ఎక్కువగా నున్నది. చింతామణి నాటకము కూడ కొంచె మించు మించుగా ఆ కాలముననే రచింపబడిన దనుమాట ప్రస్తావన నుండి తెలియుచున్నది. కాలక్రమము ననుసరించి చింతామణియే మూడవది కావచ్చుచు. ఇక మధుసేవ (1926) కు దీనికిని నడుమ వర విక్రయము వ్రాసెనని ఊహింతును. ఇవి కాక ఈ కవి ఇంకేమైనను వ్రాసి యుండెనేమో తెలియదు.

చిత్రాభ్యుదయ నాటకావతారికలో నీయన "మాదృశు లగు బాల కవులని" వ్రాసియున్నాడు. ఈ నాటకపు మొదటి ముద్రణమున ముఖ పత్రముపై "Kallakuri Narayanana Rao Medalist and Photographer, Patronized by His Excellency the Viceroy and Governor General of India" అని యున్నది.

ప్రబంధ కథ, పౌరాణిక కథల వెనుక సాంఘికేతి వృత్తముల స్వీకరించుట ఒక విధముగ క్రమమైన పరిణామముగ నున్నది. కాళ్లకూరి వారి నాటకముల నన్నిటిని ఒక్కరికే అంకితమిచ్చిరి. ఆ కృతిపతి బుద్ధిరాజు లక్ష్మీనాగలింగామాత్యుల తృతీయ పుత్రుడు వీరభద్రరాయామాత్యుడు.

అన్ని నాటకములందును కవి విమర్శకుల కొ విన్నపము చేయుచునే యున్నాడు. అవతారిక క్రింద రచనా విధానమునకో, విమర్శన పద్ధతికో సంబంధించిన యొక అనుకృతి వాక్యము వ్రాయుచున్నాడు. చిత్రాభ్యుదయమునందు. "మత్సర హృదయు లిందే వంకనైన దోషముం గ్రహించి యానందింప గలరు. నిర్మత్సరులగు పండితులు గ్రహింపదగిన గుణమం దెయ్యెడనైన వెలయించి నన్ను ధన్యుం జేయుడని పరమేశ్వరుం బ్రార్థించుచు దీనిని విరమించెద

ఎట్టి గుణవంతుడేనియు నెల్లవారి
కిష్టమగు మాడ్కి క్షితి జరియింపలేడు
ఎట్టి పండితుడేనియు నెల్లవారి
కిష్టమగు మాడ్కి కృతిరచియింప లేడు."

అనియు, పద్మవ్యూహమున

"Errors Like stars, upon the surface flow; he who would search for pearls, must dive below"

అని డ్రైడెన్ వాక్యములు, మధుసేవయందు

"గ్రంథ కర్త యుద్దేశమును గూర్చి కాసింతయేని యోచింపకయె సవరణముల నుపపాదించు సాహసికులను కలములను కాగితములను బాడుసేయ వలదని కడుంగడు ప్రార్థించుచున్నాను,"

A perfect Judge will read each work of wit with the same spirit that its author write.

అని వ్రాసినాడు.

అన్ని నాటకములకును నాందీ ప్రస్తావనలు, గ్రంథాంత గద్యములు నున్నవి. చిత్రాభ్యుదయము నందు ప్రస్తావనలో తాను బహు విధావధానము లొనర్చి బంగారు బిరుదులు వడసి పెక్కు కావ్యములు రచించి పేరు గాంచినట్లు, తనకు సకల శాస్త్ర రహస్యార్థ వేదులను నాంధ్రాక్షర తత్త్వాంధ్ర శబ్దానుశాసనాద్య పూర్వగ్రంథ నిర్మాణ స్వతంత్రులు నైన

శ్రీ పాడి వేంకట నారాయణ పండిత కవి సార్వభౌములు విద్యాగురువులైనట్లు తెలిపెను. తక్కిన నాటకముల వెనుకట ఈ ప్రశంసయేలేదు. చిత్రాభ్యుదయాంత గద్యమున శ్రీమద్గ్రంథ పఠన రచన చతురాస్యాది, బిరుదాంక భారద్వాజసగోత్రార్ణవ శశాంక, నిఖిల విద్యా నిదాన-నిరుపమావధాన... అనియున్నది. తక్కిన వానిలో తాను శ్రీమజ్జగద్గురు శంకర భగవత్పాద ప్రసాదాసాదిత మహాకవి బిరుదాంకుడనని, కవిఘంటా కలాపహస్తుడని చెప్పుకొనెను.

చిత్రాభ్యుదయమున మఱియు విశేష మున్నది. ఇందలి ప్రస్తావన బహు దీర్ఘము ప్రబంధములందలి యవతారిక వలె నున్నది. మొదటి ముద్రణమున ప్రబంధములు మున్నగు వానియందువలె పుటపై భాగమున చిత్రాంగిరాక్షస వర్ణనము-వైశ్యాసురుడు యువరాజునకు ధైర్యము చెప్పుట. ఇట్లు పేర్కొనబడి యున్నది. ఇందు మొదట PROEM అను పేర రెండు పేజీలు ఇంగ్లీషునందు కూర్పబడిన రచయిత విజ్ఞప్తి యున్నది.

అంకమును రంగములుగా విభజించుట అరుదుగా. అది యైనను సాంఘిక నాటకములందే కానగును. ఈ కవి పాత్రలలో బిల్వమంగళుడు, రఘునాథరావు ఒక జంట అట్లే కొంత సాదృశ్యము సుబ్బిశెట్టి, మధుసేవలోని కాసింలలో కానగును. నిర్మల (మధుసేవ) బిల్వమంగళుని భార్య రాధ ఒక తీరువారు.

కాళ్లకూరి వ్రాసిన నాటకము లన్నియు ఏదో డబ్బు పోకకు కాకుండ ఒక ఉన్నతాదర్శముతో, శ్రద్ధాసక్తులతో తన్నిష్ఠమగు గౌరవముతో వ్రాసియుండుట గమనార్హము. ఆకాలపు నాటకములతో పోల్చి చూచినప్పుడు వీనికిగల విశిష్టత తెల్లమగుచున్నది. వీనిని కవి రంగస్థల నాటకములుగా నుద్దేశించెననుట స్పష్టము. రంగస్థల నాటకములను వ్రాయునప్పుడు ప్రేక్షకులలోని వివిధ తరగతులను దృష్టియందిడుకొనుట తప్పదు. అటు ఆంగ్ల నాటకముల ఉత్తమత్వమునుగాని, ఇటు సంస్కృత రూపక మహత్త్వమును గాని పూర్తిగా కైవశము చేసికొనకుండ తెలుగు నాటకములలో అధిక సంఖ్యాకములు వింత బాణి నలవఱచుకొనుట ఈ కారణము చేతనే. అట్టి వానిలో నీ నాటకము లగ్రశ్రేణిని చేరుననుటలో విప్రతిపత్తి యుండదు. గతానుగతికమగు త్రోవ త్రొక్కినచోట, లేనిచోట కూడ ఈ కవి కొంత స్వతంత్రత చాటుకొనుటకే ప్రయత్నము చేసినట్లు కన్పడును.

కాళ్లకూరి వ్రాసిన కథలనే గ్రహించి పలువురు నాటకములు వ్రాసియున్నారు. వారిలో కొందరు బహునాటక కర్తలు. ఈ నాటకములలోను వానిలోను తుల్యాంశములు పెక్కు కన్పట్టుచున్నవి. నిశ్చితముగా ఏది ముందో, ఏది వెనుక నిర్ణయింపక పోవుటచే ఎవరెవరి ననుసరించిరను దాని నిచ్చట చర్చింప వీలులేదు. అంత వివరముగా వీనిని గూర్చి తెలిసికొనుటకు కుతూహలముండెనేని, సమగ్రమగు నాటక వాఙ్మయ చరిత్రము నొకదానిని సిద్ధపఱుపవలసిన యవసరమున్నదని మనవి చేయుటకే ఈ విషయము ప్రస్తావించుటయైనది.

—